## ఈవారం కథ

విచిత్రమేమిటంటే నా నీడ నాతోటే పుట్టింది. అదెప్పుడూ నాతోటే నడిచేది. నాతోటే కూర్చునేది. నాతోపాటే పడుకునేది. ఎందుచేతోకాని నా నీడెప్పుడూ మఫ్టీ పోలీసులా నన్ను కనిపెడుతున్నట్లుండేది.

మా చిన్నప్పుడు మా అమ్మమ్మ మేమంతా మంచివాళ్ళుగా, అబద్ధాలాడకుండా, అన్యాయాలు, అక్రమాలు చెయ్యకుండా, కొంపలు కూల్చకుండా పెద్దల యెడల అణుకువగా వుండాలని చెబుతుండేది. అలాగ చెప్పిన ప్రతి నీతినీ సమర్థిస్తూ ఎన్నెన్నో కథలు చెప్పేది.

మా అమ్మమ్మ చెప్పినట్లుగా నడుచుకోకపోతే ఏం జరుగుతుందన్న సందేహం కలిగింది నాకు. ఆ మాటే అడిగేను ఒకసారి. "ఒరే కుంకా! నీ నీడని నువ్వు ఎప్పుడూ చూడలేదా? అది ఎప్పుడూ నీ వెంటే వుండి నిన్ను ఒక కంట కనిపెడుతూ వుంటుంది. నువ్వు చేసిన తప్పులన్నీ నువ్వు చచ్చిన తరువాత యముడికి చెప్పి నిన్ను శిక్షించేలా చేస్తుంది. నీడ అంటే ఏమిటనుకుంటున్నావు. అది కాలభైరవుడురా! అదెప్పుడూ నీ వెంటే వుండి నిన్ను కనిపెడుతూనే వుంటుంది" అని చెప్పింది. అప్పటి నుంచి నా నీడ నన్ను భయపెట్టడం మొదలుపెట్టింది. ఒక్కొక్కసారి అది నా కంటే పొడుగెదిగి పోయేది. కొన్నిసార్లు నిరంతరం అణిచివేసుకునే నా అంతరాత్మలా కుంచించుకుపోయేది. అయితే ఏది ఏమైనా నా నీడ నాలోని నన్ను, బయటికి కనిపించే నన్ను పోలి వుండేది.

ఎప్పుడు ఏం చేద్దామన్నా నన్ను ఎవరో గమనిస్తున్నట్లు అనిపించేది. నే చేసే ప్రతి పనిని సమర్థించుకునేవాణ్ణి. చుట్టూ వున్న వాళ్ళందరి ఆమోదం పొందేవాణ్ణి. సంఘంలో నా అంతటి పెద్దమనిషిని నేనేనని నిరూపించుకోవాలన్న తపనపడేవాణ్ణి. ఇంత చేసినా నా నీడ మాత్రం నన్ను వదల్లేదు.




8-12-95 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక



## నిరీక్షణ

"చీకటమ్మ వురిటి నొప్పుల ఫలితం
తూర్పు తల్లి గర్భం నుండి
బాల భానుని ఉదయం
పగటి కన్య నిరీక్షణ ఫలితం
పడమటమ్మ వాకిట
సూర్యాస్తమయపు ఆలింగనం"

— జోయ గంజి



### కూరగాయలు

"మీ ఇంట్లో వుండేది నువ్వూ నీ భార్య ఇద్దరే కదా! మరి నువ్వేమిటి ఇలా నాలుగు సంచీలతో కూరగాయలు తీసుకెళ్తున్నావు?"
"ఇవన్నీ మేం తినడానికి కాదు గురూ! మా ఆవిడ ఫేస్ ప్యాక్‌లుగా వాడ్డానికి"

### లగేజీ

పండక్కొచ్చిన అల్లుణ్ణి గాభరాగా అడిగాడు మామగారు
"అదేమిటి అల్లుడూ! అంత పెద్ద సూట్‌కేసుతో వచ్చావ్?"
"బస్‌లో ఏభై కేజీల వరకూ లగేజీ ఉచితం అంటేనూ."

### గ్రూపులు

"మీరు పార్టీ ఫిరాయిద్దామనుకుంటున్నారా?" విలేఖరి అడిగాడు మంత్రిని.
"మాకా అవసరం లేదు. మా పార్టీలోనే వేరే గ్రూపు పెట్టుకుందామనుకుంటున్నాను."

— ఎం. మల్లికార్జున్

ఈ నీడ నన్ను వెంటాడినంతకాలం నేను మామూలుగా వుండలేను. అందర్లా అన్ని ధర్మాల్ని, నీతుల్ని, నియమాల్ని వదిలెయ్యలేను. అలవాడెప్పుడో అప్పటికవసరమని ఏర్పరచుకున్న నీతుల్ని ఒదులుకుంటే తప్ప ఇవాళ ఎవరూ బ్రతకలేరు. రామ రామ నా పరిస్థితి దుర్భరమౌతోంది.

ఎలాగైనా నానీడని తరిమెయ్యాలి? కుదరకపోతే నా నీడని ఒదిలేసి తప్పించుకు పారిపోవాలి.

నాతోటే పుట్టి, నాతోపాటే పెరిగి నాతోటే వుండే నా నీడని ఒదుల్చుకోవడమంటే నన్ను నేను లేకుండా చేసుకోవడమని అర్థం చేసుకోవడానికి నాకు అట్టే కాలం పట్టలేదు.

పిశాచరుడిగా మారిపోతే పోలేదూ అనుకున్నాను. అబద్ధాల్లోకి, అక్రమాల్లోకి, అన్యాయాల్లోకి, అసత్యాల్లోకి అడుగుపెట్టాను.

గొంగలి పురుగుకి రెక్కలు మొలిచాయి. చీకటిగా చల్లగా వుండే రెస్టారెంటుల్లో, ఎ.సి. ఇళ్లల్లో, కారుల్లో, కోర్టు హాళ్ళల్లో, పనిచెయ్యని ప్రభుత్వాసుపత్రి ఆపరేషన్ థియేటర్లలో, గాంధాల్లో ఇంకా ఎక్కడెక్కడో అనేక రూపాల్లో బ్రతుకుతున్నాయి.

మొత్తం మీద నా నీడ నుండి నేను తప్పించుకున్నాను. దానికి తిరిగి దొరక్కుండా కావాల్సిన జాగ్రత్తలు తీసుకున్నాను.

ఇదెలా సాధ్యమైందంటే నేను కోర్టులో చట్టబద్ధుడ్నై, రాజ్యాంగబద్ధుడినై నడుచుకుంటానని ప్రమాణం చేసి ప్లీడరైన తరువాత ఎవరైనా సరే దొంగల్ని, ఖూనీకోర్లనీ నమ్ముకుని బ్రతకవచ్చు. రాజకీయ నాయకుడ్ని ఆధారం చేసుకుని ఒక వెలుగు వెలగవచ్చు. పోలీసోడ్ని నమ్ముకుని పవర్‌ఫుల్‌గా బతకొచ్చు. చట్టాన్ని, రాజ్యాంగాన్ని, న్యాయాన్ని తెగనమ్ముకొని పెద్దమనిషిలా బతకొచ్చు. కానీ నీతిని నమ్ముకొని ఎవరూ బతుకలేరు అని తెలుసుకోవడానికి నాకాట్టే కాలం పట్టలేదు.

తెగిన చెప్పల్తో, జారిపోయే ప్యాంటుతో, ఒంటి కతుక్కుపోయి ఊపిరాడనివ్వని చొక్కాలో, ఎవరికోసమో కుట్టినట్టి కోటూ, గౌనూ వేసుకున్న వాళ్ళా కోర్టులోకి అడుగు పెట్టాన్నేను. అప్పుడు నా వెంట వేరే దిక్కులేని ఒకరిద్దరు పార్టీలూ, నా నీడా మాత్రం కనిపెట్టుకొని వుండేవి.

"ఈ ముద్దాయి నేరం చేశాడా" అని జడ్జిగారు అడిగినప్పుడు "చేసుంటాడు... అది ఏ పరిస్థితుల్లో చేశాడో తెలుసుకుంటే అతను చేసింది నేరం కాదని మీరు నమ్ముతారు" అని వాదించేవాడ్ని.

"ఎరక్కపోయి వీడ్ని ప్లీడర్‌గా పెట్టుకున్నాము. కొంప ముంచేసెట్టున్నాడు" అని పార్టీలు సళ్ళు కొరుక్కునేవారు.

నిజం చెప్పినందుకు నన్ను కోర్టువారు మెచ్చుకున్నారో లేదో కాని పార్టీలు మాత్రం జైల్నించి తిరిగొచ్చిన తరువాత "మర్డర్" చేస్తామని ప్రతిజ్ఞ చెయ్యకపోలేదు. ప్రాక్టీస్‌లో అనుభవం మీద తెలుసుకున్న సత్యం ఏమిటంటే, పోలీసోడ్ని మించిన సాపాత్ముడూ, దుర్మార్గుడూ, దుష్టుడూ, రౌడీ, కేడీ ఈ దేశంలో ఇంకొక్కడు లేడని.

లాకప్‌లో చనిపోయిన రిక్షా రాజయ్య భార్య వచ్చి "అయ్యా, మా ఓడ్ని పోలీసోళ్ళు ఉట్టిపున్యానికి వారం క్రితం పట్టుకుపోయారు. ఆడు ఏ పాపం ఎరగడు. పాపం చేసినట్టు ఒప్పుకోలేదని నావకొట్టేరు. సుడిసేస్తైపోతాడో తెలవడం లేదు" అని కాళ్ళమీద పడి భోరు భోర్న ఏడ్చింది.

రాజయ్యను నేను చిన్నప్పట్నించీ ఎరుగుదును. అతను చిన్నప్పుడు మా ఇంట్లో పనిచేసేవాడు. కాస్త పెద్దైన తరువాత సోడాలు అమ్ముతూ తిరిగేవాడు. కూల్‌డ్రింక్స్ పాపులర్ అవడంతో సోడాలమ్మడం మానేసి రిక్షా తొక్కడం మొదలుపెట్టాడు. అప్పట్నించీ వాడ్నందరూ రిక్షా రాజయ్య అని పిలవసాగేరు. నేను ప్లీడర్నై సైకిల్ మీద కోర్టుకెళ్ళడం చూసి బాధపడిపోయి, వీలైనప్పుడల్లా కోర్టు కెళ్ళేటైంకి వచ్చి రిక్షాలో కోర్టుకు తీసుకువెళ్ళి వదిలేవాడు. "నీకెందుకు రాజయ్యా ఈ శ్రమ" అంటే వినిపించుకునేవాడు కాదు. "ఇవాళ కాకపోతే రేపు మీరు పెద్ద ప్లీడరు అయిపోతారు. అప్పుడు నా రిక్షాలో మిమ్మల్ని ఎక్కించుకునే ఛాన్సుండదు" అనేవాడు ఎంతో ఆనందంగా. డబ్బు ఇస్తే పుచ్చుకునేవాడు కాదు. అంతా కలిపి ఒకేసారి తీసుకుని కొత్త రిక్షా కొనుక్కుంటాననేవాడు. రిక్షా ఏం ఖర్మ ఎప్పుడైనా వాడికి ఒక ఆటోరిక్షాని కొనిపెట్టాలనుకునేవాణ్ణి. అలాంటి రాజయ్యకి సహాయం చేసే అవకాశం లభించినందుకు సంతోషించాను.

"నేను ఏదోలా రాజయ్యను బయటకు తీసుకువస్తాను. నువ్వేమీ బాధపడకు. అసలు వాడ్ని ఎందుకు పట్టుకెళ్లారు?" అని అడిగాను.

"ఎందుకు పట్టుకెళ్ళారంటే ఏం చెప్పేది బాబూ. వడ్డెరోళ్ళు దొంగతనం చేసి బ్రతకాలంట. ఎవరింట్లోనో దొంగతనం జరిగిందని అనుమానం మీద పట్టుకెళ్ళారు. దొంగసొమ్ము కక్కమంటున్నారు. కాదంటే ఎక్కడైనా దొంగతనం చేసి ఆ సొమ్ము తెచ్చిమ్మంటున్నారు" అని చెప్పింది.

వడ్డెర కులంలో పుట్టడమే రాజయ్య చేసిన పాపమా? అనిపించి నా కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి. ఆ మర్నాడు కోర్టులో సెర్చ్‌వారంట్ తీసి కమిషనర్‌తోపాటు రాజయ్యని వెదకడానికి వెళ్ళాను.

లాకప్‌లో రాజయ్య కనిపించలేదు. రికార్డుల్లో రాజయ్యని అరెస్ట్ చేసినట్టుగా ఎక్కడా దాఖలాలు లేవు. ఊరుకోలేక, "ఏం చేశారు రాజయ్యని" అని అడిగాను, ఇన్‌స్పెక్టర్ని. ఆ ఇన్‌స్పెక్టర్ తాపీగా కూర్చుని సిగరెట్ వెలిగించి, మాకు కూర్చోవడానికి కుర్చీలు చూపించి ఖాళీ నిండా పొగసీల్చి వదులుతూ నిట్టూర్చాడు. "వాడు అద్దెకు తీసుకున్న రిక్షా అమ్మేసి పారిపోయాడని మాకు కంప్లెయింట్ వచ్చింది... ఐ ఆర్ ఇన్‌సర్చ్ ఆఫ్ హిం" అని చెప్పాడు. ఆ తరువాత మేం వెనక్కి వస్తుంటే నాకు మాత్రమే వినిపించేలా "దిక్కుమాలిన శవం ఒకటి కనిపిస్తే టూ టౌన్ పోలీసులు మార్చురీలో వుంచారంట, వై డోంట్ యు టేక్ ఎ చాన్స్" అని చెప్పాడు. నాకు ఒళ్లు జలదరించింది. హఠాత్తుగా హిమాలయాల్లోకి పడిపోయిన వాడిలా నిలువునా వణికిపోయాను. ఆ ఇన్‌స్పెక్టర్ చెప్పిందాంట్లో నిజం లేకపోతే బాగుండుననుకొని వెయ్యి మంది దేవుళ్ళకి మొక్కుకున్నాను. ఏ దేవుడూ నా ఆశని నిజం చెయ్యలేదు. శవమై మార్చురీలో పడివున్న రాజయ్యని బ్రతికించలేదు.

రాజయ్య దిక్కులేని చావు చావలేదు. పోలీసులు నిర్ధా

క్షీణ్యంగా కుళ్ళబొడిస్తే ఆళ్ళ చేతిలో అదు చచ్చిపోయేదు. అలాంటప్పుడు రాజయ్యది దిక్కులేని చావైతే ఇంకా ఈ దేశంలో ఎవరికీ ఏ దిక్కూ మిగల్నట్టే.

అది పట్టపగలైనప్పటికీ శవాల కొట్టు చీకటిగా వుంది. కుళ్ళు కంపు కొడుతూ వుంది. మునిసిపల్ డ్రైనేజి అయినా అంత కంపు కొట్టదనిపించింది. చిన్నప్పటెప్పుడో తాగిన ఉగ్గుపాలతో సహా జీవితంలో తిన్నదంతా బయటకు తన్నుకొచ్చి వాంతి అయిపోతుందేమోననిపించింది.

మార్చురీలో మూడు శవాలు వున్నాయి. గది తలుపులు తియ్యగానే బయట వెలుగు లోపలికి వచ్చింది. రాజయ్యకి ఒళ్ళంతా కళ్ళైపోయినట్టుగా అతని ఒంటి మీద వున్న గాయాలన్నీ నన్నే చూస్తున్నట్టుగా అనిపించి "ఏటి బాబూ ఇప్పడొచ్చారా. అంతా అయిపోయింతరువాత" అని వాడి ఒంటి మీద వున్న గాయాలు నన్ను ప్రశ్నిస్తున్నట్లనిపించింది. అకస్మాత్తుగా నా వెన్నులోంచి చలి పుట్టుకొచ్చింది.

రాజయ్య శవాన్ని చూడగానే అతని భార్య ఒక్కసారిగా బావురుమని నేల కూలింది. "మావో మావ, నీకు అప్పుడే నూరేళ్ళు నిండిపోయాయా? కొట్టిన చోట కొట్టకుండా ఒళ్ళంతా కుళ్ళబొడిచేసి చంపేసినారా? ఆళ్ళ చేతులిరిగిపోనూ, ఆళ్ళ బతుకులు బుగ్గైపోను. ఆళ్ళు నాశనమైపోను" అని శపించింది... కొద్దిసేపటికి రాజయ్య లేని రోజు గుర్తొచ్చినట్లుంది, "మావో నన్ను ఒదిలేసి పోయావా? పిల్లల్ని నేను ఏటెట్టి పెంచాలి మావా! నీతో బాటూ ఆళ్లనీ, నన్నూ తీసుకుపోతే మాకు బతుకు బాధ వుండేది కాదుకద మావా! ఇప్పుడు ఆళ్ళని ఏటిబెట్టి పెంచాలి. నేను ఏం తప్పు చేశామని మమ్మల్ని ఒగ్గేసి నీ దార్న నువ్వు ఎల్లిపోయావు... ఒద్దొద్దు... మాకీ బతుకు ఒద్దు, నేనూ నీతోపాటు ఒచ్చేస్తాను" అంటూ పిచ్చిపట్టినదాన్లా రాజయ్యని పడుకోబెట్టిన స్ట్రెచర్‌కి తల బాదుకొంది.

"ఊరుకో రాజమ్మా! రాజయ్యని పొట్టన బెట్టుకున్న వాళ్ళ సంగతి చూడాలి. పిల్లలు పెరిగి పెద్దై ఆళ్ళ కాళ్ళ మీద ఆళ్ళు నిలబడేంతవరకు గుండె దిటవు చేసుకోవాలి" అని ఆమెని ఓదార్చాను. అప్పుడు ఎందుచేతో నా వయస్సు అకస్మాత్తుగా పెరిగిపోయిందనిపించింది.

ఎక్కడ్నించి వచ్చారో కానీ అప్పుడు బిలబిల్లాడుతూ వచ్చి పడ్డారు పోలీసులు. రావడం రావడంతోటే రాజమ్మని బయటకి ఈడ్చేశారు. "ఏమిటీ అన్యాయం" అంటూ నేను కూడా బయటకి వచ్చాను.

సూర్యుడు అస్తమిస్తూ రాజమ్మ మొగం మీద బొట్టు చెరిపేసినట్లుగా నొసలు మీద రక్తం అలుముకుంది.

"ఏంటే లంజా! మిండెడి కోసం మొగుణ్ణి చంపి, ఏమీ ఎరగనట్లు మొగుడి శవం మీద పడి, ఆడ్ని ఎవడో చంపేసినట్లు ఏడుస్తావేటి... ఇంతకీ ఆ సంజకొడుకెవడు" అంటూ ఆ సంజకొడుకుని నేనేనా అన్నట్టుగా నాకేసి అనుమానంగా చూశాడు టూటౌన్ ఎస్.ఐ. ఇది వినగానే నా గుండె జారిపోయింది. పోలీసోడు ఎవర్నైనా చితగ్గొట్టి చంపెయ్యగలడనుకొన్నాను. కానీ ఇలాగ మోరల్ దెబ్బ తియ్యగలడని మొదటిసారి తెలుసుకున్నాను.

అప్పటివరకూ మొగుణ్ణి అన్యాయంగా చంపినందుకు పోలీసుల్ని తిట్టిన రాజమ్మ దెయ్యం పట్టినదాన్లా పిచ్చి చూపులు చూడ్డం మొదలుపెట్టింది.

"ఏటే సంజా నిన్నే అడుగుతున్నది, సంగతేనిటో చెప్పు" అని గద్దించేడు టూ టౌన్ ఎస్.ఐ.

రాజమ్మకి ఏం మాట్లాడాలో తోచలేదు. మొగుణ్ణి పోగొట్టుకున్న ఆడదానిగా సామభూతోనైనా బ్రతకొచ్చు, కాని మానాన్ని ఒదిలేసిన స్త్రీగా నలుగుర్లో బ్రతకలేననుకొందో ఏమో "నాకు ఎందుకింత అన్యాయం చేశావురో దేముడా? మెట్టుమెట్టూ మొక్కుతూ వచ్చి నిన్ను కొలిసాను కదా సామీ?" అంటూ తిరిగి ఏడవడం మొదలెట్టింది.

తను విసిరిన పంజాకి మరోసారి నేల కొరిగిందన్న గర్వం టూ టౌన్ ఎస్.ఐ.లో కనిపించింది.

అలా నా నీడ నించి నేను తప్పించుకున్నాను. సత్యంతో, న్యాయంతో, ధర్మాధర్మాలతో నాకు సంబంధం లేకుండా పోయింది. గెలుపు ఓటములతో మాత్రమే నాకు సంబంధం.

– నేను ఒప్పుకున్న కేసు ఎలాగోలా గెలిచాను.

– నే చేసిన ప్రతి పనీ కలిసి రాసాగింది.

– నే ముట్టుకున్న ప్రతి వస్తువు బంగారమైంది.

ఒక సెకండ్ హ్యాండ్ ఫియట్ కారు కొన్నాను. ఆ కారుకి ఎప్పుడూ ఏదో ఒక రిపేర్ వస్తుండేది. ఒక నేను రిపేర్ చేస్తే, మరోనేను ఎక్కడో పాడయ్యేది. ఎప్పుడు బయటకు తీసినా గమ్యం చేరక ముందే ఏ రోడ్డు మీదో ఆగిపోయేది. అందుచేత నలుగురు మనుషులు తోడొస్తే తప్ప కారు తీసేవాణ్ణి కాదు. ఎక్కడైనా ఆగిపోతే తొయ్యడానికైనా వుంటారని.

కారు కండిషన్లో లేకపోవడం వలన సాధారణంగా దాన్ని బయటకి తీసేవాణ్ణి కాదు. అందుచేత అది ఎప్పుడు మా ఇంటి ముందర, మా ఇంటికి ఒక బండగుర్తులా పడి వుండేది.

ఎక్కడ్నించి వచ్చిందో తెలవదు. కానీ ఒక నల్లటి కుక్క పిల్ల వచ్చి కారు క్రింద చేరింది. కారు ప్రక్కనించి ఎవరైనా వెళుతుంటే చాలు "గుర్... గుర్..." మనేది. అది విని అటుగా వెళుతున్న వాళ్ళు భయంతో పరుగెట్టేవారు. అప్పడది కారు క్రిందనించే అరుస్తుండేది.

"ఇప్పుడు మన కారుని ఎవరైనా ఎత్తుకుపోతారన్న భయం లేదండోయ్" అని సంబరపడిపోయేది మా ఆవిడ. ఆవిడ వాలకం చూస్తే ఆ కుక్కని ఆమె ఎక్కడ్నించో తెచ్చి పెంచుతున్నదేమోననిపించింది.

ఒక రోజు మా గుమాస్తా "సార్! కారు బాగు చేయించి ఎవరికైనా అమ్మేస్తే బాగుంటుందండీ! ఆ తరువాత మనమేదైనా మంచి కారు కొనుక్కోవచ్చు" అని సలహా చెప్పేడు. ఈ ఉపాయమేదో బాగున్నట్లనిపించింది. అయితే నన్ను ఎరిగిన వాళ్ళు ఎవరైనా ఈ కారు కొనడానికి సాహసిస్తారన్న నమ్మకం నాకు లేదు. ఎవరైనా నా కారు కొనుక్కోవడమంటే ఎద్దు, ఎడ్లబండిని కొనుక్కోవడం లాంటిది. రిపేర్ చేయించి రెండు రోజులు కార్లో హడావుడిగా తిరిగితే ఆ కారుకు వున్న చెడ్డ పేరు పోతుందనిపించింది. అయితే రెండు రోజులైనా కారు బయటకి తియ్యాలంటే రిపేర్కి అయ్యే ఖర్చు తడిసి మోపెడౌతుందేమోనన్న భయం వేసింది.






